teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

భారత వ్యోమగామి శుభాన్షుతో ప్రధాని మోదీ సంభాషణ



02

ములుగు | సంపుటి : 04 | సంచిక : 26 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 29 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

# తెలంగాణలో దారుణ ఘటన

**కోర్టు భవనం పైనుంచి దూకి కుటుంబం ఆత్మహత్యాయత్నం**

**ఘటనలో భార్య అక్కడికక్కడే మృతి**

**భర్త, ఇద్దరు పిల్లల పరిస్థితి విషమం**



హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మెదక్ జిల్లా కోర్టు భవనం పైనుంచి దూకి కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో భార్య అక్కడికక్కడే మృతిచెందగా





# ఆకతాయిలకు షీ టీమ్స్ చెక్




## 15 రోజుల్లో 141 మందిపై చర్యలు

- 42 మంది మైనర్లకు కౌన్సెలింగ్
- డెకాయ్ ఆపరేషన్స్ ద్వారా ఆరుగురికి జరిమానా
- మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి: రాచకొండ సీపీ

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): మహిళల భద్రతే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న రాచకొండ షీ టీమ్స్, ఆకతాయిల ఆటకట్టిస్తూ తమదైన ముద్ర వేసుకుంటున్నాయి. గత 15 రోజుల్లో (జూన్ 1 నుండి జూన్ 15 వరకు) 141 మంది వేధింపులకు పాల్పడిన వారిపై షీ టీమ్స్ చర్యలు తీసుకున్నాయి. వీరిలో 42 మంది మైనర్లు ఉండటం గమనార్హం. వాట్సాప్, డైరెక్ట్ ఫిర్యాదులు, సోషల్ మీడియా ద్వారా అందిన 163 ఫిర్యాదుల ఆధారంగా షీ టీమ్స్ తక్షణమే

మిగతా 2 లో



## స్టేషన్ హౌస్ ఆఫీసర్లు నిబద్ధతో పని చేయాలి

అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖను నిలపాలి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్

02





## మహానగరంలో అందుబాటులోకి మరో కొత్త ఫ్లైఓవర్

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహానగరంలో వాహనదారులకు మరో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం రూ.182.75 కోట్లతో నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను శనివారం సాయంత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 6 లేన్లతో 1.2 కిలోమీటర్ల మేర ఓఆర్ఆర్ నుంచి

మిగతా 2 లో

## టీమిండియా ఉమెన్స్ టీంకి సంచలన విజయం

**మహిళల ఇంగ్లాండ్ జట్టుపై గ్రాండ్ విక్టరీ**

**టి20 సిరీస్ లో బోణి కొట్టిన మహిళల టీమ్ ఇండియా జట్టు**



.. వివరాలు 2లో



02

## తుది దశకు చేరుకున్న బీజేపీ అధ్యక్షుడి ఎన్నిక


గత ఆరు నెలలుగా కొత్త సారథిపై ఉన్న ఉత్కంఠ మరో ఐదు రోజుల్లో ఉత్కంఠకు తెరపడనుంది

## జాబ్ క్యాలెండర్ ఎక్కడికి పోయింది

హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ భవన్‌లో నిరుద్యోగులతో సమావేశం

తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరిన నిరుద్యోగులు



02



## ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ

ఈ మేరకు నోటిషికేషన్ జారీ

జూన్ 10 నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

తెలంగాణ బ్యూరో, జూన్ 28 (తీన్మార్ న్యూస్): ఆరోగ్యశాఖలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి రేవంత్ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిషికేషన్ జారీ

మిగతా 2 లో

## మంత్రి లక్ష్మణ్‌కు తప్పిన పెనుప్రమాదం

మంత్రి కాన్వాయ్ ని ఢీ కొట్టిన మరో కారు

అప్రమత్తమైన కారును అదుపు చేసిన డ్రైవర్



.. వివరాలు 2లో



## యాదగిరిగుట్టలో కొత్త సర్కిల్స్‌కు నామకరణం

**పేర్లు ఎంతో అద్భుతంగా నిర్ణయం**

యాదాద్రి, జూన్ 28 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రం భక్తులతో కోలాహలంగా మారింది. బీఆర్ఎస్ హయాంలో ఆలయ రూపురేఖలు మారిపోయాయి. అద్భుతమైన గుడి నిర్మాణంతో పాటు భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించారు. తాజాగా

మిగతా 2 లో

## అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదం

అన్నపూర్ణ పథకం పేరు మార్చడంపై స్పందించిన కేటీఆర్

సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు



.. వివరాలు 2లో



## అమిత్ షా తెలంగాణ పర్యటనకు ముహూర్తం ఖరారు

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటనకు ముహూర్తం ఖరారైంది. నేడే తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాబోతున్నారు. ఈ మేరకు

మిగతా 2 లో

## పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ**

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా ఉన్న కే.శశాంకకు టీజీఐఐసీ వైస్‌చైర్మన్, ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఎండీగా ఉన్న విష్ణు వర్ధన్‌రెడ్డి డిప్యూటేషన్ పొడిగింపు రాకపోవడంతో



మిగతా 2 లో

# ఆకతాయిలకు "షీ టీమ్స్" చెక్



మొదటి పేజీ తరువాయి

స్పందించి ఈ చర్యలు చేపట్టాయి.

మెట్రో రైళ్లు, స్టేషన్లు, బస్టాపులు, కార్యాలయాలు, కళాశాలల వంటి రద్దీ ప్రాంతాల్లో వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని పోలీస్ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో, అదుపులోకి తీసుకున్న వారందరికీ ఎల్బీనగర్‌లోని పోలీస్ కమిషనర్ క్యాంప్ ఆఫీస్‌లో శిక్షణ పొందిన కౌన్సిలర్లు మరియు ప్రొఫెషనల్ సైకాలజిస్టుల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా, మైనర్లకు సీనియర్ సైకాలజిస్టుల ద్వారా ప్రత్యేక కౌన్సెలింగ్ అందించారు.

**డేకాయ్ ఆపరేషన్లతో ఆరుగురికి జరిమానా, బాల్య వివాహాలపై అవగాహన**

మహిళలపై వేధింపులను అరికట్టేందుకు షీ టీమ్స్ వినూత్న పద్ధతులను అవలంబిస్తున్నాయి. మెట్రో రైళ్లు, ఇతర పబ్లిక్ ప్రదేశాలలో నిర్వహించిన 'డేకాయ్ ఆపరేషన్ల' ద్వారా ఆరుగురిని పట్టుకొని జరిమానాలు విధించారు. ఈ ఆపరేషన్లు ఆకతాయిలలో భయాన్ని కలిగించి, వేధింపులకు పాల్పడకుండా నిరోధించడంలో సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. బాల్య వివాహాల నిర్మూలనకు కూడా రాచకొండ పోలీసులు కట్టుబడి ఉన్నారు. స్వయం సహాయక సంఘాల సహకారంతో బాల్య వివాహాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ అవగాహన కార్యక్రమాల ఫలితంగా ఇటీవల రెండు బాల్య వివాహాలను విజయవంతంగా అడ్డుకున్నారు. ఇది సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో షీ టీమ్స్ పాత్రను మరింత స్పష్టం చేస్తుంది.

**మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి:**

రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు షీ టీమ్స్ అందిస్తున్న సేవలను ఎంతగానో అభినందించారు. మహిళలు ఎటువంటి ఇబ్బంది ఎదురైనా ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీమ్స్ ను సంప్రదించాలని ఆయన కోరారు. అవసరమైతే రాచకొండ వాట్సాప్ కంట్రోల్ నంబర్ 8712662111 కు లేదా డయల్ 100 కు కాల్ చేయాలని ఆయన సూచించారు. మహిళల భద్రతకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ హామీ ఇచ్చారు. షీ టీమ్స్ కృషి సమాజంలో మహిళలకు మరింత భద్రత, స్వేచ్ఛను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

## టీమిండియా ఉమెన్స్ టీంకి సంచలన విజయం

న్యూ ఢిల్లీ, జూన్ 28 (తీన్మార్ న్యూస్): టీమిండియా ఉమెన్స్ టీం సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. మహిళల ఇంగ్లాండ్ జట్టుపై గ్రాండ్ విక్టరీ కొట్టింది. శనివారం ప్రారంభమైన టి20 సిరీస్ లో మహిళల టీమ్ ఇండియా జట్టు బోణి కొట్టింది. మొదటి మ్యాచ్ లోనే ఇంగ్లాండ్ జట్టును చిత్తు చేసి 97 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది మహిళల టీమిండియా. ఈ మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 210 పరుగులు చేసింది. అయితే ఆ లక్ష్యాన్ని చేదించే క్రమంలో ఇంగ్లాండ్ దారుణంగా విఫలమైంది. 14.5 ఓవర్లలోనే మహిళల ఇంగ్లాండ్ జట్టు 113 పరుగులకు ఆల్ అవుట్ అయింది. దీంతో 97 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది టీమిండియా. ఈ దెబ్బకు పురుషుల టీమిండియా ఓటమికి కారణమైన ఇంగ్లాండ్ పై ఈ విధంగా ప్రతి కారం తీర్చుకున్నట్లయింది. ఈ మొదటి టి20 మ్యాచ్ లో టీమిండియా కెప్టెన్ స్మృతి మందాన 62 బంతుల్లోనే 112 పరుగులు చేసింది. ఇందులో 15 బౌండరీలు అలాగే మూడు సిక్సర్లు ఉన్నాయి. అలాగే హర్లిన్ కూడా 43 పరుగులతో రాణించింది. ఈ నేపథ్యంలోనే టీమ్ ఇండియా భారీ స్కోరు చేసింది. అటు టీమిండియా బౌలర్లలో శ్రీ చరణి ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టింది. అలాగే దీప్తి శర్మ రెండు వికెట్లు, రాధా యాదవ్ రెండు వికెట్లు పడగొట్టారు. అరుంధతి రెడ్డి, అమంజోత్ తలో వికెట్ తీశారు.

## మంత్రి లక్ష్మణ్‌కు తప్పిన పెనుప్రమాదం

జగిత్యాల, జూన్ 28 (తీన్మార్ న్యూస్): ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు శనివారం సాయంత్రం పెను ప్రమాదం నుంచి బయటపడ్డారు. జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా కోరుట్ల, మెట్పల్లి లో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా మంత్రి కారుకు ప్రమాదం జరిగింది. మెట్‌పల్లి నుండి తన కాన్వాయ్‌తో వస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరపేట వద్ద మంత్రి కాన్వాయ్ కి ఎదురుగా వచ్చిన మరో కారు మంత్రి కారును బలంగా ఢీకొట్టింది. దీంతో మంత్రి ప్రయాణిస్తున్న ల్యాండ్ క్రూజర్ కారు ముందు టైరు ఊడిపోయింది. అప్రమత్తమైన డ్రైవర్ కారును అదుపు చేయడంతో ఎటువంటి గాయాలు కాకుండా బయటపడ్డారు. ఈ ప్రమాదం అనంతరం మంత్రి మరో కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాగా ఈ ప్రమాదం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ యాక్సిడెంట్ గురించి వివరించారు. అలాగే ఆ లక్ష్మీ నరసింహ స్వామి దయతో తాను రెండోసారి ప్రాణాలతో బయట పడ్డానని చెప్పుకొచ్చారు. ధర్మపురి ప్రజలకు సేవ చేస్తున్న తనకు స్వామి వారి దయ ఉందని ఆయన దయతోనే రెండు సార్లు ప్రాణాలతో బయటపడ్డానని మీడియాతో చెప్పుకొచ్చారు. కాగా గతంలో అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కాన్వాయ్ కు యాక్సిడెంట్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## తుది దశకు చేరుకున్న బీజేపీ అధ్యక్షుడి ఎన్నిక

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎన్నిక తుది దశకు చేరుకుంది. గత ఆరు నెలలుగా కొత్త సారథిపై ఉన్న ఉత్కంఠకు మరో ఐదు రోజులు తెరపడనుంది. ప్రెసిడెంట్ ఎన్నికలకు జాతీయ బీజేపీ ఈరోజు ఉదయం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. అదేవిధంగా సోమవారం పదవికి పోటీ పడుతున్న ఆశావహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నట్లు బీజేపీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ వెల్లడించారు. జులై 1న ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షుడిని అదే రోజున అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. అయితే మొదటి నుంచి పోటీలో ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్ ఉండగా మాజీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి మళ్లీ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. కానీ ఎవరూ ఊహించని విధంగా తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ప్రధానంగా ఇద్దరి మధ్యే పోటీ ఉన్నట్లు సమాచారం అందుతుంది. వారిలో మొదటి నుంచి పోటీలో ఉన్న ఈటల రాజేందర్ ఒకరు కాగా, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఉన్నారు. అయితే దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన లేకపోయినప్పటికి బీజేపీ వర్గాల్లో తీవ్రంగా చర్చ జరుగుతుంది.

## పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు

మొదటి పేజీ తరువాయి

ఆయన స్థానంలో శశాంక ను నియమించారు. టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వల్లూరి క్రాంతికి మైనింగ్, జీయాలజీ డైరెక్టర్‌గా నియమించారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో శశాంక ఉన్నారు. సెర్ప్‌అదనపు సీఈవోగా ఉన్న కాత్యాయని దేవి కి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఫ్యూచర్ సిటీ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పి.మహేందర్‌ను నియమించారు. ఆయన ఇప్పటి వరకు ఖమ్మం మెప్మా పీడీ పనిచేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో మహేందర్ మంత్రి కేటీఆర్ ఓఎస్డీగా పనిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తాజాగా కీలక బాధ్యతలు అప్పగించారు.




## అమిత్ షా తెలంగాణ పర్యటనకు ముహూర్తం ఖరారు

మొదటి పేజీ తరువాయి



షెడ్యూల్ కూడా ఫిక్స్ అయిపోయింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో బేగంపేట విమానాశ్రయానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం ఒకటి గంటల 45 నిమిషాలకు ప్రత్యేకమైన హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కార్యాలయానికి అమిత్ షా వెళ్తారు. ఇక మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభిస్తారు. అనంతరం రెండున్నర గంటలకు నిజామాబాద్- కంటేశ్వర్ క్రాస్ రోడ్డులో ఏర్పాటుచేసిన డి శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ కూడా ఉంటుంది. అనంతరం పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం ఐదున్నర గంటలకు ఢిల్లీకి మళ్ళీ తిరిగి వెళ్ళిపోతారు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా. కాగా నేటి అమిత్ షా సభను రైతులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్. పసుపు బోర్డు కల 40 ఏళ్ల చరిత్ర అన్నారు. ఆ కల సాకారమవుతున్న వేళ నేడు రైతులకు పండగ అని తెలిపారు. ఈ బోర్డు ద్వారా పసుపు రైతులకు ఎనలేని మేలు చేకూరనుందని పేర్కొన్నారు. పసుపు పరిశోధనపై కొత్త అధ్యయనం మొదలుకానుందన్నారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్.

## అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదం



హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రూ.5 భోజనం అన్నపూర్ణ పథకం పేరు మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదం, సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఢిల్లీ బాసుల ముందు మార్కులు కొట్టేయడానికి ఇంతలా దిగజారాలా? అని ప్రశ్నించారు. అంత అవసరం ఉంటే మీ పేరు మార్చుకోవవచ్చు కదా?

అని సీరియస్ అయ్యారు. రేవంత్ రెడ్డి తన పేరు మార్చుకొని రాజీవ్ గాంధీ లేదా? జవహర్ లాల్ నెహ్రూ అని మార్చుకుంటే బావుంటుందని కదా అని సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అర్ధరహిత చర్యలన్నింటినీ రద్దు చేస్తామని కీలక ప్రకటన చేశారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్టాండింగ్ కమిటీలో అన్నపూర్ణ అనే పేరు మార్చి 'ఇందిరా క్యాంటీన్'గా ఖరారు చేశారు. ఈ పేరు మార్పు కేవలం నామమాత్రమే కాదు, పథకం స్వరూపాన్ని, అందించే సేవలను కూడా విస్తృతం చేయాలనే అని ప్రభుత్వ పెద్దలు చెప్పారు.

## భారత వ్యోమగామి శుభాన్షుతో ప్రధాని మోదీ సంభాషణ



న్యూ ఢిల్లీ, జూన్ 28 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం సంభాషించారు. మీరు భారతదేశానికి అత్యంత దూరంగా ఉన్నారు కానీ భారతీయుల హృదయానికి దగ్గరగా ఉన్నారు మరియు మీ ప్రయాణం కొత్త శకానికి శుభప్రదమైన ప్రారంభాన్ని సూచిస్తుందని శ్రీ మోదీ అన్నారు. భారతదేశంలో పరిక్రమ శతాబ్దాల నాటి సంప్రదాయం అని, మరియు మీరు భూమి తల్లి పరిక్రమను ప్రదర్శించే అరుదైన అవకాశాన్ని పొందారని ఆయన అన్నారు. శ్రీ మోదీ తన హృదయపూర్వక అభినందనలు తెలిపారు మరియు కెప్టెన్ శుక్లా మిషన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం తనకు గర్వంగా ఉందని గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అన్నారు. ప్రధానమంత్రి మోదీతో తన అనుభవాలను పంచుకుంటూ, కెప్టెన్ శుక్లా మాట్లాడుతూ, తాను చిన్నప్పుడు వ్యోమగామి అవుతానని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో నేటి భారతదేశం భారతదేశ ప్రజలకు వారి కలలను నెరవేర్చుకోవడానికి అనేక అవకాశాలను అందిస్తుందని కెప్టెన్ శుక్లా అన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ప్రయాణించిన తొలి భారతీయుడు శుభాన్షు శుక్లా అని ప్రధానమంత్రి మోదీ ఆయనను ప్రస్తావిస్తూ, భూమిపై ఆయన చేసిన కఠినమైన తయారీకి, అంతరిక్ష కేంద్రంలోని వాస్తవ పరిస్థితులకు మధ్య ఉన్న తేడా గురించి ఆరా తీశారు. సున్నా గురుత్వాకర్షణ శక్తి మరియు ప్రయోగాల స్వభావం గురించి ముందుగానే తెలిసినప్పటికీ, కక్ష్యలో వాస్తవికత పూర్తిగా భిన్నంగా ఉందని ఆ వ్యోమగామి పంచుకున్నారు. నీరు త్రాగడం లేదా నిద్రపోవడం వంటి సాధారణ చర్యలు అంతరిక్షంలో ముఖ్యమైన సవాళ్లుగా మారుతాయని కెప్టెన్ శుక్లా అన్నారు. తన శిక్షణ సమయంలో తాను చాలా నేర్చుకున్నానని, తన ప్రయాణం మొత్తం దేశానికి సమిష్టి విజయం అని కెప్టెన్ శుక్లా అన్నారు. ఆకాశం ఎప్పుడూ హద్దు కాదని ఆయన యువతను కోరారు. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, అంతరిక్షంలో దాని స్వంత స్టేషన్లు ఉంటాయని ఆయన అన్నారు. అంతరిక్షం నుండి భారతదేశాన్ని మొదటిసారి చూసినప్పుడు, భారతదేశం చాలా గొప్పగా మరియు మనం మ్యాప్‌లో చూసే దానికంటే చాలా పెద్దదిగా కనిపిస్తుందని కెప్టెన్ శుక్లా అన్నారు. భవిష్యత్తులో జరుగుతున్న అంతరిక్ష ప్రయోగాలలో ఏవైనా వ్యవసాయం లేదా ఆరోగ్య రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయా అని ప్రధాన మంత్రి మోదీ అడిగారు. భారత శాస్త్రవేత్తలు తొలిసారిగా ఏడు ప్రత్యేకమైన ప్రయోగాలను రూపొందించారని, వాటిని తాను అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లానని శుభాన్షు శుక్లా పంచుకున్నారు. మొదటి ప్రయోగం మూలకణాలపై దృష్టి సారిస్తుందని మరియు గురుత్వాకర్షణ లేనప్పుడు శరీరం కండరాల నష్టాన్ని అనుభవిస్తుందని ఆయన వివరించారు. ఈ అధ్యయనం యొక్క ఫలితం వయస్సు సంబంధిత కండరాల క్షీణతను ఎదుర్కొంటున్న భూమిపై వృద్ధులకు నేరుగా సహాయపడుతుందని ఆయన హైలైట్ చేశారు. అంతరిక్షంలో ప్రయోగాలు నిర్వహించడం వల్ల కలిగే ఒక ప్రధాన ప్రయోజనం జీవ ప్రక్రియల వేగవంతమైన వేగం అని, పరిశోధకులు భూమిపై కంటే చాలా వేగంగా ఫలితాలను పొందగలుగుతున్నారని శుభాన్షు నొక్కిచెప్పారు. బుధవారం, భారత వ్యోమగామి శుభాన్షు శుక్లాతో కూడిన ఆక్సియం-4 మిషన్‌ను అమెరికాలోని ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి ప్రయోగించారు. 1984లో సోవియట్ మిషన్‌లో భాగంగా వింగ్ కమాండర్ రాకేష్ శర్మ అంతరిక్ష ప్రయాణం చేసిన నాలుగు దశాబ్దాల తర్వాత, అంతరిక్షంలోకి ప్రయాణించిన రెండవ భారతీయ వ్యోమగామి కెప్టెన్ శుక్లా.



## తెలంగాణలో దారుణ ఘటన

మొదటి పేజీ తరువాయి

భర్త, ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గమనించిన స్థానికులు ముగ్గురినీ మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు దౌల్తాబాద్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఆత్మహత్యాయత్నానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

**మహానగరంలో అందుబాటులోకి మరో కొత్త ఫ్లైఓవర్**

కొండాపూర్ వరకు ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. ఐటీకి మారుపేరు అయిన ఈ ప్రాంతంలో నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో నాటి ప్రభుత్వం ట్రాఫిక్ ను తగ్గించడానికి ఈ కొత్త ఫ్లైఓవర్ ను నిర్మించాలని నిర్ణయించగా కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని పూర్తి చేసి శనివారం నుండి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని ప్రభుత్వం, ట్రాఫిక్ పోలీసులు భావిస్తున్నారు.

## స్టేషన్ హౌస్ ఆఫీసర్లు నిబద్ధతో పని చేయాలి

హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్ ): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లు నిబద్దతో పని చేస్తే ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆ స్థానాన్ని నిలుపుకోగలుగుతుందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో శనివారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కీలకపాత్ర వహిస్తారని ఆ స్థాయిలో నిబద్ధతతో పనిచేస్తే తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అగ్రస్థానాన్ని కొనసాగించగలుగుతుందనే ఆశాభవం వ్యక్తం చేశారు. ప్రజల క్షేమమే పరమావధిగా భావిస్తూ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు నిజాయితీగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం పోలీస్ శాఖకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అందుకోసం పోలీస్ శాఖ అవసరమైన అన్ని సదుపాయలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పోలీసు సిబ్బంది ప్రజల కోసం ఉన్నదనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రజల శాంతి భద్రతలను కాపాడాల్సి ఉందని డిజిపి సూచించారు. ప్రజల ఆకాంక్షలలో కాల క్రమేణా మార్పులు వస్తుంటాయని తదనుగుణంగా పోలీస్ సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పనిచేస్తే పోలీస్ అధికారులకు మంచి పేరు ఉండదని తద్వారా పోలీసు సిబ్బంది భవిష్యత్తు ఆశించిన స్థాయిలో ఉండదని పేర్కొన్నారు. పోలీసు అధికారుల బంధువులు, స్నేహితులు ప్రజలే కాబట్టి వారి ద్వారా కూడా తమ పనితీరును అంచనా వేసుకోవచ్చున్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ పనితీరును మెరుగుపరచుకోవడమే గాక తమ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బందిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని తద్వారా నిజం వెలికి తీయాలని, తద్వారా అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. కన్విక్షన్ రేటు పెరిగినప్పుడు బాధితుల అభిమానం పొందగలుగుతామని నిందితులలో తప్పు చేయకూడద నే ఆలోచన రావాలన్నారు. క్యూఆర్ కోడ్ సంతృప్తిని రాష్ట్రస్థాయి పోలీస్ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. 100 శాతం చేరుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కృషి చేయాలన్నారు. చాలా కాలం క్రితం అమలులో ఉన్న ట్రాఫిక్ పద్ధతి ప్రకారం చాలాన్లు వసూలు చేసేవారని తద్వారా పోలీస్ సిబ్బంది పై ఆరోపణలు వచ్చేవని కానీ క్యాష్ లెస్ పద్ధతి అమల్లోకి వచ్చిన తర్వాత ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిపై ఆరోపణలు తగ్గాయన్నారు. ఈ విధంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ తమ ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా, క్రిమినల్ జస్టిస్ సిస్టం ప్రకారం పని చేస్తూ బాధితులకు అండగా ఉంటూ నిందితులను శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రథమ స్థానంలో ఉండడమే కాక, మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ వారు ప్రకటిస్తున్న టాప్ పోలీస్టేషన్‌లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్టేషన్లు కూడా అవార్డులు గెలుచుకోవడం గమనించాలని, ఈ రకమైన ప్రశంసలు తమకు కూడా రావాలని రాష్ట్రంలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లందరూ నిబద్ధతతో పని చేసినప్పుడే తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ మరింతగా పేరు సంపాదిస్తుందన్నారు.

## జాబ్ క్యాలెండర్ ఎక్కడికి పోయింది


హైదరాబాద్, జూన్ 28 (తీన్మార్ న్యూస్): ఎన్నికల మందు జాబ్ క్యాలెండర్ హడావుడి చేశారని ఇప్పుడు అది ఎక్కడికి పోయింది రేవంత్ రెడ్డి అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిరుద్యోగులు ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున యువతకు సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షా 62 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.

**ప్రియాంక సీఎంకు మొట్టికాయలు వెయ్**

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన ప్రియాంక గాంధీ ఏడాదిలోపు అన్ని ఉద్యోగాల భర్తీకి మాటిస్తున్నానని చెప్పారనే విషయాన్ని హరీశ్ రావు గుర్తు చేశారు. అదేవిధంగా ఐదు అంశాలతో కూడిన యూత్ డిక్లరేషన్‌ను ఆమె చేతుల మీదుగ విడుదల చేయించారని తెలిపారు. యువత ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి బాధ్యత తీసుకున్న ప్రియాంక గాంధీ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. 20 నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌పై ఎలాంటి ప్రకటన చేయడం లేదని ఈ విషయంలో గాంధీల కుటుంబ గౌరవం, పరువు పోతోందని ప్రియాంక, సీఎం రేవంత్‌కు రెండు మొట్టికాయలు వేసి అడగాలని డిమాండ్ చేశారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు అంశాలు చెప్పారని అందులో ఏ ఒక్కటి అమలు కాలేదని ఆక్షేపించారు. అమరుల కుటుంబాలకు నెలకు రూ.25 పెన్షన్, ఉద్యోగం అన్నారని అందుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అధికారంలోకి వచ్చిన తొలి యేడులోని ఇస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. యువతులకు స్కూటీలు ఇస్తామని చెప్పి దోఖా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ కాస్త జాలీ నోట్ల క్యాలెండర్ అయిందని హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ

మొదటి పేజీ తరువాయి




చేసింది. రెండ్రోజుల క్రితమే డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ థెరపిస్ట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా మరో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈమేరకు జూన్ 10 నుంచి దరఖాస్తులకు ఆహ్వానం పలకనుంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గడిచిన 17 నెలల్లో 8 వేలకుపైగా పోస్టులను భర్తీ చేసినట్లు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. తాజాగా మరో 2322 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్, 1931 మల్టి పర్పస్ ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నట్టు తెలిపింది. అయితే ఇప్పటికే ఆయా పోస్టులకు సంబంధించిన ఫలితాలు విడుదల కాగా మెరిట్ జాబితాలు సిద్ధం చేస్తున్నారు అధికారులు.

## యాదగిరిగుట్టలో కొత్త సర్కిల్స్‌కు నామకరణం

యాదగిరిగుట్టలో కొత్తగా నిర్మించిన సర్కిల్స్‌కు నామకరణం చేశారు. కృష్ణ శిలతో ఆలయం నిర్మించిన సమయములోనే ఈ సర్కిల్స్ (కూడళ్ళు) ఏర్పాటు చేశారు. కానీ వీటికి పేర్లు పెట్టకపోవడముతో భక్తులు తాము ఎక్కడ ఉన్నామో అర్థంకాని స్థితిలో ఉండేది. అలాగే తమ వాళ్ళను కలవడానికి ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం ఈ నామకరణం సర్కిల్స్ కు పేర్లు పెట్టడంతో భక్తులకు చాలా సులభం తాము ఎక్కడ ఉన్నామో తెలుస్తోంది. తమ వాళ్ళను కలవడానికి సులువుగా ఉంటుందంటుంది. ఈ పేర్లు కూడా ఎంతో అద్భుతంగా నిర్ణయించారు. శ్రీ యాదఋషి సర్కిల్, శ్రీ హనుమాన్ సర్కిల్, శ్రీరామానుజ సర్కిల్, శ్రీ ప్రహ్లాద సర్కిల్, శ్రీ గరుడ సర్కిల్ వంటి పేర్లతో కూడళ్లకు నామకరణం చేశారు.

